# మృత్యుశిల్పం

## భగీరథ

డియర్ వాణీ,

ఆశ్చర్యంగా వుందా? ఆనందంగా వుందా? అనూహ్యంగా వుందా? నీ మనోభావాల్ని నేను చదవగలను. ఐదు సంవత్సరాల మనపరిచయంలో అనుక్షణం నిన్ను చదువుతూనే వున్నాను. ఐతే ఆ చదివింది అర్థంచేసుకొనే స్థాయికి నేనింకా ఎదగలేదేమో? బహుశా ఈ జీవితకాలంలో ఎదుగుతానన్న నమ్మకంలేదు.

ఒక్కవిషయం మాత్రం స్పష్టంగా చెప్పగలను. నువ్వు ఎవ్వరికీ అర్థంకావు. అలా ఎవరైనా నిన్ను పూర్తిగా అర్థం చేసుకున్నాను అనుకుంటే వాడంత ఫూల్ ప్రపంచంలో మరొకడు వుండడు.

ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు? అని విసుక్కుంటున్నావు కదూ? ఏ విషయానికైనా ఉపోద్ఘాతం అవసరమే. నీ విషయంలో దీని అవసరం ఎంతో వుంది. అంచేత దయచేసి ఈ లేఖను పూర్తిగా చదువు. ఆ తరువాత నా హృదయం ముక్కలైనట్టు ఈ లేఖ అయినా నేను బాధపడను. ప్రాణం వున్న వాళ్లనే తృణప్రాయంగా చూస్తున్న నువ్వు ప్రాణంలేని వాటిని గురించి పట్టించుకుంటావంటే నేనెలా నమ్ముతాను? అది అసంభవమని నాకు తెలియదా?

నువ్వు అందమైన దానివి, తెలివిగల దానివి, మాత్రమేకాదు చిన్నపిల్లలతో ఆడుకున్నట్టు మగవాళ్ళతో ఆడుకొనేదానివి. నువ్వు ఆత్మాభిమానం అనుకుంటావే, అది అహంకారం. మానవత్వం అనే మాటకు సరైన నిర్వచనం నీకు తెలియదు.

సముద్రంతో నిన్ను పోల్చాను గుర్తుందా? ఎందుకలా పోల్చావు? అంటే అప్పట్లో నీకు సరైన సమాధానం చెప్పలేదు. సముద్రం గంభీరంగా వుంటుంది. లోపల అగ్నిగుండాలు, అగ్నిపర్వతాలు, సుడిగుండాలు, పెద్దపెద్ద స్టీమర్లను కూడా కబళించే తిమింగలాలు వుంటాయి. సముద్రపు అలలు నీ పెదవులపై కదలాడే చిరునవ్వుతో పోల్చవచ్చు. నీ నవ్వును చూస్తున్నవారిని ఆమత్తులోపడ లోపల దాగిన అగ్నిపర్వతాల్ని తిమింగలాల్ని చూసే అవకాశం వుండదు. కాదు నువ్వు అలా మరిపిస్తావు. అందుకే నువ్వు సముద్రానివి. దూరంగా వుండి చూసే వాడి దృష్టికి అది కళాత్మకంగా ఎలా కన్పిస్తుందో అలాగే నువ్వు కూడాను. దగ్గరకు వస్తేకాని తెలియదు సముద్రపు నీరులా నీ ప్రణయం ఉప్పగా వుంటుందని. అది ప్రాణులకు పనికిరాదని. వ్యర్థమైన నీరని, నీ ప్రేమ కూడా అంతే!

నువ్వు ఆకర్షణీయమైన దీపానివి. నీ నవ్వుల జల్లులో నీ కంటిచూపుల వేడిమివాడి మసైపోతారని చివరివరకు తెలియదు. ఆ ఆకర్షణ అల్లాంటిది. నువ్వు వెలుగును పంచుతున్నానని అనుకుంటున్నావు. నీ మోహంతో జీవితాల్ని చీకటిలోకి నెట్టివేస్తున్నావని నీకు తెలియదు. తెలుసుకోవాలని నువ్వెప్పుడూ అనుకోవు.

ఆరోజు నాకింకా బాగా గుర్తుంది. సాఫీగా సాగిపోతున్న నాజీవితాన్ని అగాధంలోకిపడవేసిన రోజు. వ్యామోహం ఉచ్చులో చిక్కుకున్న రోజు. నీ చూపు నాపైపడినరోజు గుర్తొచ్చింది కదూ?

బంజారాహోటల్‌లో పార్టీకొచ్చావు. అందరూ నీ దృష్టిలో పడాలని తహతహలాడుతున్నారు. నువ్వు మాత్రం ఒకమూలగా కూర్చున్న నా దగ్గరకు వచ్చావు. సీరియస్‌గా ఆలోచిస్తున్న నన్ను భుజం పట్టుకొని కుదిపావు. నీ ధైర్యానికి మెచ్చుకున్నాను. నీ అతిచనువుని కోపగించుకున్నాను. నాకిప్పుడు అంత బాగా గుర్తులేదు.

టేబుల్‌కి ఎదురుగా కూర్చుని నిన్ను పరిచయం చేసుకున్నావు. అప్పుడు నిజంగా నాకు ఆశ్చర్యం వేసింది. ఆపైన ఆనందం కలిగింది. ఉత్సాహంగా వున్న అందర్నీ కాదని నా దగ్గరకు వచ్చినందుకు. అయితే తరువాత తెలిసింది, నా మిత్రుడు ద్వారా నేనెవరో తెలుసుకొని వచ్చావని. ఏ ఉద్దేశంతో వచ్చావని.

నీ మాటలతో నన్ను ఆకర్షించావు. నీ చూపులతో నన్ను బంధించావు.

జీవం వున్నట్టు బొమ్మల్ని చిత్రించే నేను నా ఎదుట సాక్షాత్కరించిన సజీవ సుందరికి జీవం లేదని చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను. అది నీ అదృష్టం. ఇది నా దౌర్బల్యం. నువ్వు నన్నెందుకు ఆకర్షించావో నా పరిచయం కోసం ఎందుకు తహతహలాడావో మళ్ళీ నేను గుర్తు చెయ్యాల్సిన అవసరం లేదు. నీ పథకం విజయవంతమైంది. నీ కోరిక నెరవేరింది.

నీ ప్రేరణవల్లే నేను ప్రఖ్యాత చిత్రకారుడినయ్యానని నీ ఊహ. అది నిజం కాదు. ఆర్టిస్టుకి ఒకరు కలిగించినందువల్ల ప్రేరణ కలగదు. అతనిలో ఆ స్పందన రావాలి. అందే అంతర్గతంగా అతనిలో చైతన్యం కలగాలి. అది ఏ ఒక్కరివల్లా సాధ్యం కాదు.

నాకు జాతీయ స్థాయిలో గుర్తింపు నీవల్ల వచ్చిందని అనుకునే నువ్వు, నావల్ల నీకెంత పేరొచ్చిందని ఎప్పుడైనా కనీసం కలలోనైనా అనుకున్నావా? నువ్వు నీ అహంతో ఆలోచిస్తావు. వాస్తవానికి దూరంగా వుంటావు.

ఒకటి మాత్రం ఒప్పుకుంటాను. నిన్ను చూశాక నా వయసు మేల్కొంది. నిన్ను చూశాక నా మనస్సు అనుభవాల వాకిళ్ళవైపు చూసింది. నిన్ను చూశాక నా కళ్ళు కలలను కౌగిలించుకున్నాయి.

జీవితాన్ని అన్ని కోణాలనుంచి చూడాలని అనుకున్నాను. కాని, నువ్వు ఒక్క కోణంనుంచే చూడమన్నావు. నీ ప్రేమ లోగిలినుంచి, అనంతమైన ప్రణయ సామ్రాజ్యాన్ని సందర్శించవచ్చునని నమ్మించావు.



నీ పెదవుల విన్యాసుపై నా మనస్సును చిత్రించాలని అనిపించేవాడిని. ఇది మామూలు మనిషిగా నాలో కలిగే భావాలు. చిత్రకారుడిగా నీ మూర్తిని అద్భుతంగా చిత్రించాలని, అది లక్షలాది మందిని ఆకర్షించాలని నిరంతరం తపిస్తూ నీలోని అందాల్ని పరిశీలిస్తూ లోలోని అంతరంగాన్ని మోములో చూపించటం ఎలాగా అని ఆలోచిస్తూ ఉండేవాడిని.

అయితే నీకు ఒక సందేహం రావచ్చు. నేను వ్యక్తిగా ఈ లేఖ రాస్తున్నానా? చిత్రకారుడుగానా? అని–చిత్రకారుడు ఎప్పుడూ నీలాంటి వాళ్ళకు లొంగడు నీలాంటి వాళ్ళ అందాలకు దాసోహం అనడు. నీలాంటి వాళ్ళను తన కుంచెకు ఉపయోగించుకుంటాడు. అంతే అర్ధమైందకదూ?

నీ సహాగం కోసమో. నీ సానుభూతికోసమో నేనిప్పుడు లేఖ రాయడం లేదు. నీవల్ల నేను ఎంతగా దిగజారి పోయ్యానో నీ కపట ప్రేమ వల్ల నా జీవితాన్ని ఏ స్థితికి దిగజార్చుకున్నానో తెలియజేయడానికే!

చిత్రకారుడి ప్రభావం వ్యక్తిమీద లేకపోవచ్చు కానీ, వ్యక్తి ప్రభావం మాత్రం తప్పకుండా చిత్రకారుడి మీద వుంది. అందుకే ఇవ్వాళ నేను ఈ స్థితిలో వున్నాను.

నేను ఒకప్పుడు మాట్లాడటమే అపురూపంగా వుండేది. అతి తక్కువగా మాట్లాడే ఆ మాటల్ని వినడానికి ఎందరో ఆసక్తితో వచ్చేవారు. ఇవ్వాళ అనర్గళంగా మాట్లాడుతుంటే, కనీసం ఒక్కరు కూడా వినడానికి మిగలడం లేదు. అనూహ్యమైన ఈ మార్పుకు కారణం నువ్వేకదూ?

నా బలహీనతని గిచ్చగొట్టావు నా బాధ్యతను మరిపింపజేశావు నాలో కోరికలకు శ్రీకారం చుట్టావు నాలో చిత్రకారుడి పతనానికి ముహూర్తం నిర్ణయించేవు

ఎంత అవివేకిని నేను? ఎంత అమాయకుణ్ణి నేను? ఎంత ఆశాజీవిని నేను?

రంగుల జగత్తును వదిలి రసమయ లోకంలో వచ్చి నిలబడ్డాను. తన్మయత్వానికి తిలోదకాలిచ్చి ఆనందాన్ని కౌగిలించుకున్నాను ఎంత ఆరాటపడ్డానో తలుచుకుంటే సిగ్గేస్తోంది

నవ్వుతున్నావు కదూ? ఆ నవ్వేకదూ నాలో ఆశల్ని మేల్కొల్పింది. ఆ నవ్వేకదూ నన్ను ఆలోచనా రహితుణ్ణి చేసింది. ఆ నవ్వేకదూ నన్ను మృత్యుగుహలోకి విసిరేసింది.

చిత్రాన్ని తప్ప జీవితాన్ని గురించికూడా ఆలోచించని నేను ఇప్పుడు అనుక్షణం నీ గురించి ఆలోచిస్తున్నాను. ఎందుకో తెలుసా? నీలాంటి ఆకర్షణీయమైన స్త్రీ ఎంత ప్రమాదకరమైందో నా కుంచె ద్వారా లోకానికి చాటాలని. కాని, నా కుంచే నా మాట వినడం లేదు నా వేళ్ళు వణుకుతున్నాయి నా మనస్సు ఒకటి ఆలోచిస్తే, నా కుంచె మరో రూపు ఇస్తుంది. మనస్సు మాట కుంచె వినడం లేదు రెండింటికీ అవినాభావ సంబంధం వుండటంలేదు పరస్పర వైరుధ్యం కన్పిస్తోంది చిత్రకారుడి మనస్సు ద్వేషంతో నిండి

పోతే. వ్యక్తి మనస్సు అనురాగంతో పండి పోయింది అందుకే నిన్ను నన్నులా తిప్పు మరోలా చిత్రించలేక పోతున్నాను. అంతే నేను ఇప్పటికీ నిన్ను ప్రేమించగలుగుతున్నాను మనస్ఫూర్తిగా ఆరాధించగలుగుతున్నాను. నువ్వు పరోక్షంగా నా మనస్సుని కూడా కంట్రోల్ చేస్తున్నావు. లేకపోతే అది నామాట వినకుండా ఎలా వుంటుంది? దానిపై నీ ప్రభావం వుంది, కాదంటావా?

వాణీ నీకు ఆపేరే ఎందుకు నీతల్లిదండ్రులకు పెట్టాలనిపించిందో నాకిప్పుడు కొంచెం అర్థమవుతోంది. నీ వాణి పరోక్షంగా కూడా మగవాడి గుండె చప్పుడుకు లయ (తాళం) కావాలని, మగవాడి జీవితాన్ని లయగా (మృత్యువు) మార్చెయ్యాలని, నీకా పేరుపెట్టి వుంటారు. నిజంగా నువ్వు సార్థక నామధేయురాలివి.

వాణీ నారాణి అనుకున్నాను అప్పుడు ని విశ్వరూపం తెలియనప్పుడు. వాణి నా మృత్యువు అనుకుంటున్నాను, నీ నిజ స్వరూపం తెలిశాక

జీవితాన్ని అన్ని కోణాలనుంచి చూడాలని అనుకున్నాను. కానీ, నువ్వు ఒక్క కోణం నుంచే చూడమన్నావు. అదీ నీ ప్రేమ కౌగిలినుంచి. అప్పుడు అనంతమైన ప్రణయ సామ్రాజ్యాన్ని సందర్శించవచ్చునని నమ్మించావు. ఆరోజే నాలోని చిత్రకారుడికి సమాధి సిద్ధంచేశావని ఎంత ఆలస్యంగా తెలుసుకున్నాను.

నాలోని చిత్రకారుడు నువ్వు అవహేళన చేసినప్పుడే చచ్చిపోయాడు. ఇప్పుడు నేను అంటే నిన్ను ప్రేమించినవాడు, నిన్ను ఆరాధించినవాడు, వాడు ఇవ్వాళ మృత్యువుకి ఆహ్వానం పంపేడు.

మృత్యువు ఎంతో దయగలది నీ అంత పాషాణ హృదయం దానికిలేదు. అందుకే నను వరించడానికి వస్తోంది.

పౌర్ణమి నాటి చంద్రుని కిరణాల్లా మృత్యు నీడ నామీద ప్రసరిస్తోంది నాకెంత హాయిగా వుందో? నాకెంత తృప్తిగా వుందో? నాకెంత గర్వంగా వుందో?

నాలో ఎప్పుడో చనిపోయిన చిత్రకారుడు మళ్ళీ ఉదయిస్తున్నాడు నా కళ్ళు మళ్ళీ ప్రకాశవంతంగా వెలుగుతున్నాయి. నావేళ్ళు ఎక్కుపెట్టిన బాణాల్లా నా ఆజ్ఞకోసం ఎదురు చూస్తున్నాయి నాలో కోటి భావాలు, శతకోటి చిత్రాలు, రంగు రంగుల్లో కదలాడుతున్నాయి



## విడాకులు

"విడాకులు కావాలని మీరిద్దరూ అర్జీ పెట్టుకున్నారుగా, ఇప్పుడు వద్దంటున్నారేం!" అడిగాడు జడ్జి

"ఏం చెయ్యమంటారు, మీరు తీర్పు వాయిదాలు వేసిన ఈ మూడేళ్ళలో ముగ్గురు పిల్లలు పుట్టారు మరి" అన్నాడావ్యక్తి

-మిథున్‌చక్రవర్తి (కొత్తగూడెం)

ఎప్పుడూ సందర్శించని వర్ణ చిత్రలోకంలోకి ప్రవేశించాను. నా శరీరం దూదిపింజలా ఎంతో తేలిగ్గా వుంది. నా హృదయ స్పందనలో ఎన్నో తరాల మనుష్యులని, చూడగలుగుతున్నాను నా కనురెప్పలపై యుగయుగాల నాగరికత నాట్యం చేస్తోంది.

నా మనోనేత్రానికి వేలాది సంవత్సరాల

మీ తెలివితేటలు ఉపయోగించుకోండి

రు. 40,000

విలువచేసే బహుమతులు గెలవండి

1వ బహుమతి : కలర్ టీవీ లేదా రూ. 7500/- నగదు.
2వ బహుమతి : బ్లాక్ & వైట్ టీవీ లేదా రూ. 2500/- నగదు.
3వ బహుమతి : టేప్ రికార్డర్ లేదా రూ. 1000/- నగదు.
సమాధాన బహుమతి : ఏవన్ మిక్సర్ రూ. 280/- తగ్గింపు రేటుపైన లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రూ. 180/-




"మీ అభిమాన సినీతారను ఎంపిక చేయండి" అన్న పోటీలో పాల్గొని విలువైన బహుమతులు గెలుచుకోండి.
ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం. భారత దేశమంతటా మా ఏవన్ మిక్సర్ గ్రైండర్‌ని ప్రజాదరణ పొందేట్టు చేయడమే దీని ధ్యేయం.
మీరు చేయవలసినది :
ప్రక్కనిచ్చిన, సంఖ్యలతో కూడిన ఫోటోలలో అత్యంత ప్రజాదరణగల హీరోను ఎంపిక చేసుకుని 1వ, 2, 3వ స్థానాలను నిర్ధేశించండి. ఇదే మోస్తరుగా స్త్రీ తారలను కూడా ఎంపిక చేయండి.

నిబంధనలు : ఒక కుటుంబంవారు ఒకే ఒక ఎంట్రీని పంపకోవాలి. ఎంట్రీని తెల్లకాగితం మీదగాని లేదా పోస్ట్ కార్డు మీదగాని పంపకోవచ్చు. మీరు చేసిన మంచి సూచనలకు బహుమతులు లభిస్తాయి, ఫలితాలు వెలువడిన వెంటనే గెలుపొందిన వారికి తెలియజేస్తాము మేనేజ్‌మెంట్ వారిదే అంతిమ నిర్ణయం. 15 దినాలలో మీ ఎంట్రీని పంపకోండి. మీ చిరునామాను ఇంగ్లీషులోగాని లేదా హిందీలో రాయండి.

NATIONAL TRADING COMPANY
POST BOX NO. 2715 KAROL BAGH NEW DELHI-5



## రేపు

బస్టాపులో నిలుచున్నాడు మహేష్ రోజూ వచ్చే బిచ్చగాడొచ్చాడు "బాబూ ధర్మం" అంటూ

"చిల్లర లేదు అర్ధరూపాయి వుంది, పావలా తీసుకుని పావలా ఇచ్చెయ్యి" అని ఇచ్చాడు మహేష్.

"రేపు మీరెలాగూ పావలా వేస్తారుగా, రేపు మీదగ్గరకు రానులెండి" అని చక్కా పోయాడు బిచ్చగాడు.

-బి.వి.ఎస్. బాబు (తెనాలి)

నాటి స్త్రీలు కన్పిస్తున్నారు ఇసుక వేస్తే రాలనంతటి గుంపు రకరకాల స్త్రీలు. రంగురంగుల స్త్రీలు రమ్యమైన స్త్రీలు రస లోకం నుండి ఊడి పడ్డట్టు వున్న స్త్రీలు. శృంగారానికి ప్రతీకలుగా నిలిచిన స్త్రీలు ప్రపంచంలో వున్న స్త్రీలంతా ఒక్క చోట చేరినట్టు వుంది నన్ను నేను మర్చి పోయి చూస్తున్నాను కాదు గాల్లో తేలిపోతూ వారి అందాల్ని తనివితీరా చూడగలుగుతున్నాను

చుక్కల్లో చంద్రుడులా అంతమంది స్త్రీలలో ఒక స్త్రీ మెరుపు మెరిసినట్టు, హరివిల్లు విరిసినట్టు మల్లెపందిరి నవ్వినట్టు-ఆమెచుట్టూ వున్న స్త్రీలంతా వెలవెలపోతున్నారు ఆమె రాణిలా ఎంత ఠీవిగా వుంది.

ఆమె సొగసు తేనెవాకలా, ఆమె ఎత్తైన వక్షం ఎగిరిపడే తరంగంలా, ఆమెనడుం ప్రణయ గీతిలా, ఆమె పిరుదులు వసంతంలో కోయిల పాటవిన్న మయూరం ఆటలా, ఆమెజెడ మరుని చూపులా ఆమె అధరాలు పౌర్ణమి చంద్రుని కిరణాల్లా, ఆమె కనుబొమలు కృష్ణ పాదాలుగా, ఆమె కళ్ళు ప్రణయోన్మాదంతో బుసలుకొట్టే కాలనాగులా వున్నాయి ఆమెను ఎప్పుడో, ఎక్కడో చూసినట్టు మాటాడినట్టు స్పర్శించినట్టు, ప్రేమించినట్టు లీలగా అన్పిస్తోంది ఎవరీమె? ఎన్నో తరాల క్రిందటి స్త్రీ నాకెలా తెలుసు? ఇదెలా సాధ్యం?

ఈ స్త్రీలు రాజసం కన్నా రాక్షస స్వభావమే ఎక్కువ కన్పిస్తోంది. ఆమెకి మరింత చేరువగా వెళ్ళి స్పష్టంగా చూశాను ఎంత ఆశ్చర్యం? ఎంత వింత? ఎంత విచిత్రం? ఈమెలో వాణీ పోలికలు కాదు. వాణీలో ఈమె పోలికలు అంటే ఆ స్త్రీ నువ్వే. నువ్వేనూ, ఓ హ్ నా మెదడు బద్దలై పోతోంది. నా కళ్ళతో నీ చూపు శూలల్లా దిగబడిపోతోంది. నేను-నేను ఏమై పోతున్నాను? ఎందుకిలా అయిపోతున్నాను

వాణీ, కాదు నువ్వు స్త్రీవి. సర్వకాలసర్వావస్థలయందూ. నువ్వు నువ్వే, నీ భౌతిక స్వరూపంలో తప్ప, మానసిక రూపంలో మార్పు లేదు కాలంతో పాటు నీ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నావు, అందితే కాటేస్తున్నావు. అందకపోతే బుసకొట్టి మట్టిలో కలిపేస్తున్నావు, నీ అందంతో మగవాడిని ఆడిస్తున్నావు

ఏమిటిది? నాలో మళ్ళీ భయం తొంగి చూస్తోంది. నా శరీరం వణుకుతోంది. మాట రావడం లేదు మనస్సు మొద్దు బారుతోంది కలం పట్టిన చేయి కాలానికి దాసోహం అంటుంది. గుండె చప్పుడు క్రమంగా తగ్గిపోతోంది. నేను-ఏమై పోతున్నాను. ఎక్కడికి పడిపోతున్నాను. నా ప్రక్క ఇంత అగాధం ఏమిటి? నా కాళ్ళు తేలి పోతున్నాయి. నేను......నాకేమీ...తెలియడం లేదు......నే......ను...! ✻


# రు. 6,000ల విలువగల బహుమతులు గెలువండి

## ఎంట్రీ ఫీజు లేదు

మాకు మొదట చేరిన పది ఎంట్రీలకు వాచి ఉచితంగా ఇవ్వబడును.

### బహుమతులు : టెలివిజన్ లేక టేప్‌రికార్డర్

కన్సొలేషన్ బహుమతులు : జినివా టు-ఇన్-వన్

ఇందులో పాల్గొన్నవారికి రు 310/-ల విలువగల మోడల్ ట్రాన్సిస్టర్ రు 170/-లకే ఇవ్వబడును.

ఇది వ్యాపారాభివృద్ధి పథకం. మీరేమి చేయాలి?

నమూనాలో చూపిన ప్రకారం పోస్టుకార్డు లేక సాదా కాగితంపై 16 ఖాళీ చదరపు గళ్ళు తయారు చేయండి. నిలువుగా, అడ్డంగా, క్రాస్‌గా కూడినా 45 మొత్తం వచ్చేటట్లు చేయండి. 4 నుండి 19 అంకెలు మాత్రమే ఉపయోగించాలి. ఒక అంకె ఒకసారి మాత్రమే వాడాలి. 20 రోజుల లోపల ఎంట్రి చేరాలి. మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో మాత్రమే రాస్తూ మీ ఎంట్రీని పోస్టుకార్డుపై రాసి పంపవచ్చును.

ప్రత్యేక మొత్తం 38

| | | | |
|---|---|---|---|
| 2 | 17 | 14 | 5 |
| 12 | 7 | 8 | 11 |
| 9 | 10 | 13 | 6 |
| 15 | 4 | 3 | 16 |

**OLYMPIC TRADERS (WAB)**

**Post Box No. 9425 DELHI-110051**